Registered No. HSE-49. [Price : Rs.1-00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 10]** **AMARAVATI, WEDNESDAY, 6th FEBRUARY, 2019.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 6th February, 2019.

## L. A. BILL No. 10 of 2019.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH VALUE ADDED TAX ACT, 2005

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth year of the Republic of India as follows:

1. (i) This Act may be called the Andhra Pradesh Value Added Tax (Amendment) Act, 2019. *Short title and commencement*

(ii) It shall be deemed to have come into force with effect on and from the 10th September, 2018.

2. In the Andhra Pradesh Value Added Tax Act, 2005, in Schedule-VI, in the Table, *Amendment to Schedule-VI*

(i) in column No. (4), "rate of tax", against item No. 2 "Petrol", for the expression "31% + Rs.4/- per litre", the expression"31% + Rs.2/- per litre", shall be substituted.

(ii) in column No. (4) "rate of tax", against item No.5, "All kinds of Diesel Oils including C-9", for the expression "22.25% + Rs.4/- per litre", the expression "22.25% + Rs.2/- per litre", shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

*The Andhra Pradesh Value Added Tax Act, 2005 was introduced in the State of Andhra Pradesh with effect from 01-04-2005 to levy and collect taxes on sale of goods. Under the said Act, Petrol and Diesel are taxed @ 31% + Rs.4/- per litre and 22.25% + Rs.4/- litre respectively on the sale price at the point of first sale in the State under items 2 and 5 of Schedule-VI of the said Act.*

Considering the steep rise in the retail prices of petrol and diesel consequent to the rise in crude prices and levy of high excise duty and cess by Government of India pushing up the prices of diesel and petrol to Rs.79.98 per litre and Rs.86.71 per litre respectively as on 10-09-2018, Government with a view to provide relief to the consumers reduced the additional tax on Petrol and Diesel from Rs.4/- per litre to Rs.2/- per litre in exercise of the powers conferred on it under Section 79(1) of the APVAT Act by suitably amending the entries 2 and 5 of Schedule-VI of the APVAT Act vide notification in G.O.Ms.No.467, Revenue (CT-II) Dept., Dt. 10-09- 2018 during the XII sessions of State Legislature.

The first proviso to Section 79(2) of the APVAT Act mandates that if any notification is issued under section 79(1) when the Legislative Assembly is in session, a bill shall be introduced in the Assembly during that session to give effect to the notification.

Since no Cabinet meeting was held after issuing the notification and the sessions were adjourned sine die on 19-09-2018, the Bill could not be introduced in the Assembly. Therefore, the notification reducing the additional tax on petrol and diesel from Rs.4/- per litre to Rs.2/- was reissued in G.O.Ms.No.534, Revenue (CT- II) Dept., Dt.24-10-2018.

This Bill seeks to give effect to the aforesaid notification as mandated under Section 79(2) of the Andhra Pradesh Value Added Tax Act, 2005.

**YANAMALA RAMAKRISHNUDU**
Minister for Finance, Planning,
Commercial Taxes Legislative Affairs.

## FINANCIAL MEMORANDUM

The proposed Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019 will result in a revenue loss of Rs.1120 Cr. per annum approximately.

**YANAMALA RAMAKRISHNUDU**
Minister for Finance, Planning,
Commercial Taxes Legislative Affairs.

## MEMORANDUM UNDER RULE 95 OF THE PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2019 after it is passed by the State Legislature, may be submitted to Governor for his assent under Article 200 of the Constitution of India.

**YANAMALA RAMAKRISHNUDU**
Minister for Finance, Planning,
Commercial Taxes Legislative Affairs.

**M. VIJAYA RAJU,**
Secretary to State Legislature (I/c).

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2019, ఫిబ్రవరి 6వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2019లోని 10వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజా రాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (i) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) చట్టము, 2019 అని పేర్కొనవచ్చును.

(ii) ఇది, 2018, సెప్టెంబరు 10వ తేదీన మరియు అప్పటి నుండి అమలులోనికి వచ్చినట్లు భావించబడవలెను.

అనుసూచి-VIకు సవరణ.

2. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క అనుసూచి-VI లోని పట్టికలో,

(i) వరుసగడి సంఖ్య (4)లో, అంశము నెం. 2 "పెట్రోలు" ఎదురుగా "పన్నురేటు", "31% + రూ. 4/-లు లీటరు ఒక్కింటికి" అను పదబంధమునకు బదులుగా "31% + రూ. 2/-లు లీటరు ఒక్కింటికి" అను పదబంధమును ఉంచవలెను;

(ii) వరుసగడి సంఖ్య (4)లోని అంశము నెం. 5 "సీ-9తో పాటు అన్ని రకముల డీజిలు ఆయిల్లు" ఎదురుగా "పన్నురేటు", "22.25% + రూ. 4/-లు లీటరు ఒక్కింటికి" అను పదబంధమునకు బదులుగా "22.25% + రూ. 2/-లు లీటరు ఒక్కింటికి" అను పదబంధమును ఉంచవలెను.

## ఉద్దేశాలు - కారణాలు

వస్తువుల అమ్మకముపై పన్ను విధించి, వసూలు చేయుటకు 1-4-2005 నుండి ప్రభావము కలిగిఉండే విధముగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005ను ప్రవేశపెట్టడం జరిగింది. సదరు చట్టము యొక్క అనుసూచి-VIలోని అంశములు 2 మరియు 5ల క్రింద రాష్ట్రంలోని మొదటి అమ్మకపు పాయింటు వద్ద అమ్మకపు ధరపై పెట్రోలు లీటరు ఒక్కింటికి 31% + రూ.4/-లు మరియు డీజిలు లీటరు ఒక్కింటికి 22.25% + రూ.4/-లు చొప్పున సదరు చట్టము క్రింద పన్ను విధించడం జరిగింది.

క్రూడు వెలలలోని పెరుగుదల దరిమిలా పెట్రోలు మరియు డీజిలు చిల్లర అమ్మకపు వెల ఒక్కసారిగా పెరిగిపోవడాన్ని మరియు భారత ప్రభుత్వము అధిక ఎక్సైజు సుంకము మరియు సెస్సును విధించి 10-09-2018 నాటికి డీజిలు మరియు పెట్రోలు ధరలను వరుసగా లీటరు ఒక్కింటికి రూ.79.98/-లు మరియు రూ.86.71/-లకు పెంచడాన్ని పర్యాలోచించి వినియోగదారులకు ఉపశమనం కలుగజేసే ఉద్దేశంతో 10/9/2018 తేదీగల రెవిన్యూ (సి.టి ) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.467లోని అధిసూచన ద్వారా ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము యొక్క అనుసూచి-VIలోని అంశములు 2 మరియు 5లను తగురీతిగా సవరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము యొక్క 79(1) పరిచ్ఛేదము క్రింద దానికి ఒసగబడిన అధికారములను వినియోగిస్తూ పెట్రోలు మరియు డీజిలుపై అదనపు పన్నును రూ. 4/-ల నుండి రూ.2/-లకు 12వ రాష్ట్ర శాసనమండలి సమావేశాలలో ప్రభుత్వం తగ్గించింది.

శాసనసభ సమావేశములో ఉన్నపుడు 79(1) పరిచ్ఛేదము క్రింద ఏదేని అధిసూచన జారీ చేయబడినచో ఆ అధిసూచనకు ప్రభావమును కలిగించు నిమిత్తము ఆ శాసనసభలోనే ఒక బిల్లును ప్రవేశపెట్టవలసి ఉంటుందని ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారితపన్ను చట్టము యొక్క 79(2) పరిచ్ఛేదమునకు మొదటి వినాయింపు తప్పనిసరి చేస్తున్నది.

అధిసూచన జారీ చేయబడిన మీదట మంత్రి మండలి సమావేశము జరుగనందునను, 19-9-2018 తేదీనాడు సమావేశములు నిరవధికముగా వాయిదా పడినందున, శాసన సభలో బిల్లును ప్రవేశపెట్టడం జరుగలేదు. అందుచేత, పెట్రోలు మరియు డీజిలుపై అదనపు పన్నును లీటరుకు రూ.4/-ల నుండి రూ.2/-లకు తగ్గిస్తూ 24-10-2018 తేదీ నాటి రెవిన్యూ (సి.టి-II) శాఖ జి.ఓ.ఎమ్.ఎస్.నెం.634లో అధిసూచనను మరల జారీ చేయడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టము, 2005 యొక్క 79(2) పరిచ్ఛేదము క్రింద తప్పని సరిచేయబడినందున పైన పేర్కొనిన అధిసూచనను అమలుపరచడానికై ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది.

**యనమల రామకృష్ణుడు,**

ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు,

శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

## ఆర్థిక వివరణ

ప్రతిపాదించబడిన ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2019 వలన రెవిన్యూ నష్టము సంవత్సరానికి సుమారుగా రూ. 1120 కోట్ల వరకు ఉండవచ్చును.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (సవరణ) బిల్లు, 2019ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**యనమల రామకృష్ణుడు,**
ఆర్థిక మరియు ప్రణాళిక, వాణిజ్య పన్నులు,
శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి.

**ఎం. విజయ రాజు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి).

----- X -----

Printed and Published by the Commissioner of Printing, Government of Andhra Pradesh, at A.P. Legislative Assembly Press, Velagapudi, Amaravati.